క్లుప్తంగా

ఏసు బోధనలు అనుసరించాలి

• ఎమ్మెల్యే అనిల్‌కుమార్



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : ఏసుక్రీస్తు శాంతి బోధనలను అనుసరిస్తూ ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్ ఆకాంక్షించారు. నెల్లూరు నగర వాసులకు ఆయన ఆదివారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు క్రీస్తు మార్గాలను అనుసరించాలని కోరారు.

దాతృత్వం, దయాగుణం అలవర్చుకోవాలి

• డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్



నెల్లూరు(దర్గామిట్ట) : ఏసుక్రీస్తులోని దయాగుణం, సహనం, దాతృత్వం, త్యాగం వంటి లక్షణాలను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్ కోరారు. నెల్లూరు నగర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యావత్ ప్రపంచానికి ప్రేమ, కరుణను పరిచయం చేసి సన్మార్గంలో నడిపించే ఏసు క్రీస్తు జన్మించిన క్రిస్మస్ రోజును ప్రతిఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

సాయి శ్రీ హాస్పిటల్ ప్రారంభం



హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు సిటీ : నగరంలోని విజయమహల్ గేటు రోడ్డులో అలేఖ్య స్వీట్స్ పక్కన సాయి శ్రీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా బృందావనంలో ఆర్థోపెడిక్ అండ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ కిశోర్ చంద్రారెడ్డి, గైనకాలజిస్ట్ అండ్ ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ బిందురెడ్డి ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించారన్నారు. అనంతరం డాక్టర్‌లు చంద్రారెడ్డి, బిందురెడ్డి మాట్లాడుతూ అన్నిరకాల ఆర్థోపెడిక్ సమస్యలకు, పిల్లలు లేనివారికి, గర్భిణులకు వైద్యసేవలు అందించడంతో పాటు 24 గంటల యాక్సిడెంట్, ఎమెర్జన్సీ కేసులు చూస్తామని తెలిపారు.

వేదపండితులకు పురస్కారాల ప్రదానం



నెల్లూరు(బృందావనం) : హనుమద్‌వ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని రాయాజీవీధిలో ఉన్న శివరామకృష్ణ భజన మందిరంలో కామధేను పురస్కారాల కన్వీనర్ మైపాడు రాజాశర్మ ఆధ్వర్యంలో వేదపండితులకు వేద విద్యానిధి పురస్కారాలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా రాజాశర్మ మాట్లాడుతూ నాలుగు వేదాలకు సంబంధించి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కంచి జ్యోతిస్వరూప్‌శర్మ, శృంగేరి భారతి తీర్థస్వామి, దేవరకొండ నాగరాజశర్మ, పప్పు శ్రీకాంత్‌శర్మ, పప్పు నవీన్‌శర్మలకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో చతుర్వేదుల శ్రీరామమూర్తి, రామాయణం మహేష్‌స్వామి, సమయానందస్వామి, శిరోమణిశర్మ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్‌కు సత్కారం



నెల్లూరురూరల్ : నగరంలోని పొదలకూరు రోడ్డు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ వారు 'నిండునూరేళ్లు వర్ధిల్లు' కార్యక్రమంలో భాగంగా ఈనెలలో జన్మించిన వారిని ఆదివారం సత్కరించారు. వాకర్స్ సభ్యులు సావిత్రమ్మ, శేషమ్మ, మేరీ బ్లేసింగ్‌టన్, కామాక్షిమానస సత్కారాన్ని అందుకున్నారు. అనంతరం అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు తుంగా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సీహెచ్ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ గవర్నర్ మెట్టు సుధాకర్‌రెడ్డి, ఖాజామస్తాన్, చెంచయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు అండగా సీఎం జగన్

ఇందుకూరుపేట: రాష్ట్రంలోని ముదిరాజ్‌లకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని, వారికి ప్రత్యేక స్థానం కల్పించారని ఆ కార్పొరేషన్ చైర్మన్ కొర్నా నారాయణరావు అన్నారు. గంగపట్నం శ్రీచాముండేశ్వరి దేవి అమ్మవారి ఆలయ ఆవరణలో ఉన్న కల్యాణ మండపంలో ఆదివారం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

సింహపురిలో క్రిస్మస్ శోభ

• శాంతిదూత కరుణామయున్ని స్తుతిస్తూ గీతాలు

నెల్లూరు(బృందావనం) : జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ సందడి నెలకొంది. ఆదివారం రాత్రి నుంచే క్రైస్తవ మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలంకరణలతో చర్చిలు కళకళలాడుతున్నాయి. నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న సుబేదారుపేట ది లోన్‌స్టార్ బాప్టిస్టు చర్చి, సంతపేట రోమన్ క్యాథలిక్ కెథడ్రిల్, రైల్వేఫీడర్స్‌రోడ్డులోని లోన్‌స్టార్ చర్చిలో, వీఆర్సీ సెంటర్‌లో ఉన్న బాప్టిస్టు చర్చి డానీహాల్లో, ఫత్తేఖాన్‌పేటలోని సెయింట్ ఆంటోని చర్చిలో, రామిరెడ్డిపేట ది తెలుగు సెకండ్ బాప్టిస్టు చర్చి, బట్వాడిపాళెం ది సెంటినరీ బాప్టిస్టు చర్చి, నీలగిరి సంఘంలోని హెబ్రోన్ బిలీవర్స్ అసెంబ్లీస్ చర్చి, సాల్వేషన్ ఆర్మీ చర్చి, పొదలకూరు రోడ్డులో యునైటెడ్ బాప్టిస్టు చర్చి, వేదాయపాళెంలోని ది గుడ్‌న్యూస్ బాప్టిస్టు చర్చిలతో పాటు నగరంలోని అన్ని క్రైస్తవ మందిరాల్లో శనివారం రాత్రి నుంచే క్రిస్మస్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. చిన్నారుల నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. క్రిస్మస్ గీతాలు ప్రతి చర్చిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



సంతపేట ఆర్‌సీఎం చర్చిలో బాల ఏసును చూపుతున్న బిషప్ ఎండీ ప్రకాశం

హ్యాపీ మెర్రీ క్రిస్మస్

నగరంలోని సంతపేట రోమన్ క్యాథలిక్ బిషప్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. క్రీస్తు జన్మదినం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో బిషప్ ప్రకాశం ప్రత్యేక ప్రార్థనలు జరిపి బాలఏసును భక్తులకు చూపించారు. సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు 'మెర్రీ క్రిస్మస్.. హ్యాపీ క్రిస్మస్' అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్ కట్ చేసి ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు. ఆ తర్వాత వాహనాల్లో క్రీస్తును స్తుతిస్తూ సంగీత వాయిద్యాలతో ప్రధాన రోడ్లలో సంబరాలు జరిపారు.





పూరిపాకలో బాల ఏసు జనన వృత్తాంతాన్ని వివరిస్తూ ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు



హాజరైన నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్, తదితరులు



క్రిస్మస్ వేడుకలకు హాజరైన క్రైస్తవులు

రాజకీయాల్లో యువకుల పాత్ర కీలకం



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

• ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరురూరల్ : ప్రస్తుత రాజకీయాల్లో యువకుల పాత్ర ఎంతో కీలకమని నెల్లూరు ఎంపీ, వైఎస్సార్ సీపీ రూరల్ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రూరల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 200 మంది యువత నగరంలోని ఎంపీ ఆదాల నివాసంలో ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు కల్పిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరడం మంచి పరిణామమన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పాటుపడాలన్నారు. ఆయా ప్రాంతాల్లోని సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అలరించిన క్రీస్తు గాన జయంతి



క్రీస్తుగాన జయంతిలో గాయక బృందం, సంఘ నేతలు

నెల్లూరు(బృందావనం) : ఏసుక్రీస్తు జనన వృత్తాంతాన్ని పాటలు, సంగీత రూపంలో తెలిపే క్రీస్తు గాన జయంతి అలరించింది. వీఆర్సీ సెంటర్ వద్ద ఉన్న బాప్టిస్టు చర్చి డానీహాల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో యువత మధురగీతాలను ఆలపించింది. కేఎస్ క్రిస్టోఫర్, గంటా రచించిన పాటలకు గుర్రం సుధాకర్, గుర్రం అరుణ్‌కుమార్, జమ్ముల జయకుమార్ స్వరకల్పన చేశారు. ఈ క్రీస్తుగాన జయంతిని 1966 నుంచి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు క్వైర్ డైరెక్టర్ బిల్లి శ్యామ్‌సన్ తెలిపారు. తెలుగు క్రైస్తవ సమాజంలో ఈ సంగీత ప్రక్రియ డానీహాల్‌కు మాత్రమే సొంతమని తెలియజేశబూరు. సంఘ కాపరి రెవ. కె.శ్యామ్‌సన్‌కుమార్ వాక్యోపదేశం చేశారు. ఈ సంగీత విభావరికి మాంటి రొమెల్‌రాయ్, పీజే జోయల్‌శ్యామ్, బెన్ని ఆకాష్‌ప్రిన్స్ వాద్య సహకారం అందించారు. సాహిత్య సంగీత సేవలందించిన గంటా థామస్ మౌంట్‌బాటన్, గుర్రం అరుణ్‌కుమార్, బిల్లి శ్యామ్‌సన్‌లను సంఘ పెద్దలు జమ్ముల జయకుమార్, నిర్మల సుధాకర్, ప్రభుదాస్‌పాల్, జార్జి స్టీవెన్‌సన్‌లు సత్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ సురేంద్రబాబు, కోశాధికారి జీబీ విజయభాస్కర్, మాంటి రొమెల్‌రాయ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమద్వ్రతం



నెల్లూరు(బృందావనం) : వేదాయపాళెంలోని మహాత్మ గాంధీనగర్‌లో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో హనుమద్‌వ్రతాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తొలుత ఆంజనేయస్వామికి పూజలు, హోమాలు విశేషంగా జరిగాయి. సాంప్రదాయంగా రాత్రి శ్రీవారి కల్యాణం, శ్రీరామ పట్టాభిషేకం, ఆంజనేయస్వామికి పుష్పాభిషేకం గావించారు. ఉభయకర్తలుగా బిజ్జం విజయకుమార్‌రెడ్డి వాణీ మల్లీశ్వరి దంపతులు వ్యవహరించారు.

డివైడర్‌ను ఢీకొన్న బైక్

• వ్యక్తికి గాయాలు

నెల్లూరు(క్రైమ్) : బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తి తలకు గాయమైన ఘటన మినీ బైపాస్ రామలింగాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆదివారం చోటుచేసుకుంది. నార్త్ ట్రాఫిక్ సమాచారం మేరకు.. పెంచలకోనకు చెందిన శంకరయ్య కుటుంబం ప్రస్తుతం పడారుపల్లిలో ఉంటున్నారు. ఆయనకు శివలోకేష్ కుమారుడు. ఆదివారం సాయంత్రం శివలోకేష్ తన స్నేహితుడు సాయిప్రసాద్‌తో కలిసి బైక్‌పై మినీబైపాస్ మీదుగా బయలుదేరారు. శివలోకేష్ బైక్ నడుపుతూ జీపీఆర్ కల్యాణ మండపం సమీపంలో రామలింగాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి మీద వేగాన్ని నియంత్రించలేకపోయారు. దీంతో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో శివలోకేష్ తలకు తీవ్రగాయమై రక్తస్రావమైంది. దీంతో స్నేహితుడు ఆయనను చికిత్స నిమిత్తం హుటాహుటిన మెడికవర్ హాస్పిటల్‌కు తరలించారు. నార్త్ ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనా స్థలంలో శివలోకేశ్

వచ్చేనెల 28న మిస్ నెల్లూరు 2024

నెల్లూరు(బృందావనం) : జనవరి 28న మిస్ నెల్లూరు 2024 పోటీలను నిర్వహించనున్నట్లు 25 కళాసంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తెలిపారు. నగరంలోని కనకమహల్ సెంటర్‌లో నటరాజ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'మిస్ నెల్లూరు 2024 నెల్లూరు నెరజాన' పోటీలకు సంబంధించిన ఆడిషన్స్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేపట్టిన మిస్ నెల్లూరు 2023 పోటీలకు అనూహ్య స్పందన వచ్చిందని, ఈ క్రమంలో జనవరి 28న నెల్లూరు అనిల్‌గార్డెన్స్‌లో గ్రాండ్ ఫినాలే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతను మిస్ నెల్లూరు 2024 టైటిల్‌తో ఘనంగా సత్కరిస్తామన్నారు. మన్మంత్ర రెస్టారెంట్ అధినేత అఖిలారెడ్డి స్పాన్సర్‌గా వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో 25 కళా సంఘాల కన్వీనర్లు దోర్నాల హరిబాబు, షేక్ అమీర్‌జాన్, భాస్కర్, హరనాథ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమరావతి కృష్ణారెడ్డితో నిర్వాహకులు

గోశాలకు గడ్డిమోపుల వితరణ



నెల్లూరు(బృందావనం) : మూలాపేటలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలోని లయన్స్‌క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకిని అధ్యక్షుడు దొంతంశెట్టి సునీల్ ఆధ్వర్యంలో గోశాలకు ఆదివారం పశుగ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ దేవస్థానంలోని గోశాలలో జరిగిన అగ్నిప్రమాదంలో వరిగడ్డి దగ్ధమైందని, దీంతో తమ క్లబ్ సభ్యులు నరేంద్ర, రాములు, జొన్నలగడ్డ మోహన్‌రావు, కోట శ్రీనివాసులు తదితరుల ఆధ్వర్యంలో 108 గడ్డిమోపులను దేవస్థానానికి అందించామన్నారు.

సైకాలజిస్ట్‌కు అభినందన



నెల్లూరు(బృందావనం) : జేసీఐ నెల్లూరు టౌన్ పూర్వ అధ్యక్షుడు, సైకాలజిస్ట్ సింగంశెట్టి అభిషేక్‌ను పప్పులవీధిలోని జేసీఐ భవన్‌లో ఆదివారం అభినందన సభ నిర్వహించారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన రాష్ట్రీయ గౌరవ్ అవార్డును అందుకున్న సందర్భంగా ఈ మేరకు అభినందిస్తున్నట్లు జేసీఐ నెల్లూరు టౌన్ నిర్వాహకులు సీహెచ్ కిషన్ తెలిపారు. కోట సత్యనారాయణ, సత్యం, మురళి, కిశోర్, జగన్‌మోహన్, రావూరి సునీల్‌కుమార్, సాయిరంగనాథ్, సాయిరామ్, హరికిషన్ పాల్గొన్నారు.

చందన, సీఎమ్మార్‌లో పండగ సంబరాలు

• రెండో వీక్లీ డ్రా విజేత పద్మావతి



విజేతను ప్రకటిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం) : చందన, సీఎమ్మార్‌లో క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండగల సందర్భంగా నిర్వహిస్తున్న రెండో వీక్లీ డ్రా విజేతగా ఎస్.పద్మావతి (కూపన్ నంబర్- 4808) నిలిచారు. ఆదివారం సీఎమ్మార్‌లో డాక్టర్ శివప్రసాద్ రెండో వీక్లీ డ్రాను తీసి విజేతను ప్రకటించారు. అనంతరం సీఎమ్మార్ అధినేత మావూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ చందన, సీఎమ్మార్ పండగ సంబరాల్లో భాగంగా ప్రతిరోజు ఐదుగురు విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. వీక్లీ డ్రాలో 5 టీవీఎస్ మోటార్‌సైకిళ్లు, బంపర్ డ్రాలో 2 టాటా టియాగో కార్లను విజేతలకు అందజేయనున్నామన్నారు. కార్యక్రమంలో రాజీయాడ్స్ అధినేత పెంచలయ్య, మేనేజర్ వాసు తదితరులు పాల్గొన్నారు.